క్లుప్తంగా

సమష్టిగా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నల్లచెరువు: ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యకర్తలు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేద్దామన్నారు. జగన్ పాలనలో ప్రజలకు జరిగిన మేలును ఇంటింటికీ వెళ్లి వివరించి.. ఫ్యాను గుర్తుకు ఓటు వేయించాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనిత, బసిరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథనాయుడు, మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి, సర్పంచ్ పంచ రత్నమ్మ, సేవాదళ్ కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ షమీవుల్లా, టెంపుల్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, నాయకులు డాక్టర్ శంకర్, రఫీ, రాంజనేయులు, హనుమంతురెడ్డి, సూర్యనారాయణరెడ్డి, బాబూరెడ్డి, ఆది, శేఖర్‌రెడ్డి, డీజే ఈశ్వర్‌రెడ్డి, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



ఎంపికైన వారిని సన్మానిస్తున్న నాయీబ్రాహ్మణులు

పుట్టపర్తి టౌన్: పుట్టపర్తిలోని సాయిగౌరీ అపార్టుమెంట్‌లో గౌరవాధ్యక్షులు రిటైర్డ్ టీచర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నాయీబ్రాహ్మణ సేవాసంఘం పట్టణ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా సుగమంచి శ్రీనివాసులు, ఉపాధ్యక్షునిగా సుబ్రహ్మణ్యం, కిష్టప్ప, ప్రధానకార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా మల్లేపల్లి జయచంద్ర, జాయింట్ సెక్రటరీగా వెంకటరమణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలంటే విభేదాలు వీడి పార్టీలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రమణ, వెంకటేస్, గోపాల్, గురుప్రసాద్, సుధాకర్, మురళి, భాస్కర్, మంజునాథ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కన్నా పార్టీనే ముఖ్యం

కదిరి అర్బన్: తమకు ఉద్యోగం కన్నా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే ముఖ్యమని ముత్యాలచెరువు పంచాయతీకి చెందిన ఆంజనేయులు, శేషానందరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం వారిద్దరూ వలంటీర్ పోస్టులకు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖలను ఎంపీడీఓ అంజనప్పకు అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల సంక్షేమానికి ఎంతగానో పాటుపడుతున్నారని, అందులో తమను భాగస్వాములు చేసి పథకాలు అందేలా చూడడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా అధికార పార్టీకి పనిచేయడానికి ఇబ్బందులు ఎదురవడంతో.. తాము వలంటీర్ పోస్టులకు రాజీనామా చేస్తున్నామన్నారు.

కొల్లాపురమ్మకు పూజలు



బత్తలపల్లి: మండల కేంద్రంలోని కొల్లాపురమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు తీరిన భక్తులు మూగ జీవాలు బలి ఇచ్చారు.

నాటుసారా స్వాధీనం

నల్లచెరువు: నల్లజోడువారిపల్లి సమీపంలోని నాటుసారా స్థావరంపై ఎస్‌ఐ లింగన్న పోలీసు సిబ్బందితో కలిసి మంగళవారం దాడి చేశారు. నడింపల్లికి చెందిన కుళ్లాయప్ప అనే వ్యక్తి నుంచి 10 లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకున్నారు.

వైద్య సేవలపై నిర్లక్ష్యం వద్దు

ధర్మవరం రూరల్: వైద్య సేవల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని డీఎంహెచ్‌ఓ కృష్ణారెడ్డి సిబ్బందికి సూచించారు. మంగళవారం రేగాటిపల్లిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. వైద్య సిబ్బందికి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పుష్పలత, ఎన్‌హెచ్‌ఎం నాగరాజు, చిన్నపిల్లల వైద్య నిపుణులు వెంకటేశ్వర్లు, ఈఎన్‌టీ స్పెషలిస్టు నివేదిత, కంటి వైద్య నిపుణులు ఉరుకుందప్ప, కుమార్‌రెడ్డి, సూపర్‌వైజర్ రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గాయాలు

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం సిద్ధరాంపురానికి చెందిన ఇద్దరు విద్యార్థులు మంగళవారం పదో తరగతి పరీక్షలు రాసి ఆటోలో తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆటో అదుపుతప్పి కింద పడటంతో విద్యార్థులు చరణ్‌తేజ, కృష్ణప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో విద్యార్థులను డీఈఓ మీనాక్షి, ఆర్డీఓ భాగ్యరేఖ, హెచ్‌ఎం శ్రీకాంత్ పరామర్శించారు.

జగన్ ఉంటేనే జనం బాగు



ధర్మవరంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



బడన్నపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి,



వృద్ధురాలికి సంక్షేమ పథకాల లబ్ధి వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- 325 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరిక

ధర్మవరం అర్బన్: 'పేదలకు అండగా నిలబడి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించి వారి గుండెల్లో నిలిచారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. జగన్ ఉంటేనే జనం బాగుపడతారు' అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. ధర్మవరంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం 16, 26 వార్డుల నుంచి 325 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారందరికీ కేతిరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా ఇళ్ల వద్ద చర్చించుకుని ఎవరు అధికారంలో ఉంటే పేదలు జీవితాలు బాగుంటాయో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. పాదయాత్ర సమయంలో వైఎస్ జగన్ అన్ని వర్గాల ప్రజల కష్టాలు తెలుసుకుని 'నేను విన్నాను.. నేను ఉన్నాను' అని ధైర్యం చెప్పి అధికారంలోకి వచ్చాక జనరంజక పాలన అందించారని గుర్తు చేశారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చి ఆదుకున్నారన్నారు. కరోనా సమయంలో బంధువులు సైతం పట్టించుకోకపోయినా.. సచివాలయ- వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ వైద్యం, ఇతర అన్ని సదుపాయాలూ కల్పించారని చెప్పారు. చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రి అయినా ఏ రోజూ ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. జగన్ సర్కారు పథకాలు అమలు చేస్తుంటే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారన్నారు. ఎన్నికల వేళ గిమ్మిక్కులను నమ్మొద్దని.. ప్రజలకు మంచి చేసిన వారికి తోడుగా నిలబడాలని సూచించారు. జగన్ అధికారంలో ఉంటేనే సంక్షేమ పథకాలు అన్నీ వస్తాయన్నారు. సైకిల్ బయట ఉండాలని, గ్లాసు సింకులో ఉండాలని, ఫ్యాను తిరుగుతూ చల్లగా ఉండాలని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గంలో 93 శాతం అంటే 97 వేల ఇళ్లకు పథకాలు అందించామని తెలిపారు. ధర్మవరం ఎమ్మెల్యేగా ఉంటూ తాగునీరు, ఆస్పత్రులు, ఫ్లెటైవర్ బ్రిడ్జీలు, అండర్ బ్రిడ్జీలు, రహదారులు, రిజర్వాయర్లు, పాఠశాలలు ఇలా అనేక అభివృద్ధి పనులు చేసి చూపించానన్నారు. టీడీపీ హయాంలో ఒక్కటైనా అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. ప్రజల కోసం నిరంతరం ఆలోచించి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి లేకపోతే మన జీవితాలు బాగుండవన్నారు. జగనన్న 154 సార్లు బటన్ నొక్కి మనకు సంక్షేమ పథకాలు అందించారని.. మరి ఈ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్, 26వ వార్డు పరిశీలకులు మేడాపురం సూరి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కోటిరెడ్డి బాలిరెడ్డి, ప్రకాష్, కౌన్సిలర్లు మాసపల్లి సాయికుమార్, గోరకాటి పురుషోత్తంరెడ్డి, నాయకులు చాంద్‌బాషా, అమీర్‌బాషా, తొండమాల రవి, శంకర్ యుగంధర్, తరుణికంటి రమేష్, బీరే కేశవ, తీర్థాల వెంకటరమణ, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరింది వీరే..

16వ వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్ ఆధ్వర్యంలో 125 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో చేరాయి. చేరిన వారిలో వెంకటేష్, దాసరి ముకుంద, అంగడి భోజరాజు, బోనాల వెంకటేష్, గుర్రం క్రిష్ణమూర్తి, గడ్డం రంగనాథ్, గుర్రం గోపాల్, బండ్లపల్లి రంగనాథ్, బెల్లం పరమేష్,శీలా పాండు, మాదన అంజి తదితరులు ఉన్నారు.

- 26వ వార్డు పరిశీలకులు మేడాపురం సూరి ఆధ్వర్యంలో 200 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో మురళి, ఆనంద్, కాటమయ్య, నరేంద్ర, ఇలియాజ్, పెద్దన్న, బాలకృష్ణ, తలారి శ్రీనివాసులు, చాకలి ఆదినారాయణ, అనిత, రాజమ్మ, ఆకుల రవి, వెంకటనారాయణ, అంజి, ఖలందర్, బాషా, బాబు తదితరులు ఉన్నారు.

చంద్రబాబు కుట్రలను తిప్పికొడదాం

ధర్మవరం రూరల్: అధికారం కోసం విషం జిమ్మే నక్కజిత్తుల చంద్రబాబు కుట్రలను తిప్పికొడదామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని గొల్లపల్లి, బడన్నపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పూలు చల్లుతూ, బాణ సంచా పేల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసినట్లు చెప్పారు. మీ ఇంట్లో మంచి జరిగి ఉంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరుతున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా అంటే అది ఒక జగన్‌మోహన్‌రెడ్డే అన్నారు.

ఎన్ని పొత్తులతో వచ్చినా భయపడేది లేదు

ప్రజా క్షేత్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక చంద్రబాబు ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకున్నాడని ఎమ్మెల్యే కేతిరెడ్డి విమర్శించారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసి, 40 ఏళ్ల రాజకీయ అనుభవం అని చెప్పుకునే చంద్రబాబు ఏనాడూ పొత్తులు పెట్టుకోకుండా పోటీ చేసింది లేదన్నారు. గతంలో ప్రధాని మోదీని విమర్శించిన చంద్రబాబు ఇప్పుడు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం చూస్తుంటే ఓటమి భయం ఆయన్ను ఎంతగా వేధిస్తోందో ఇట్టే తెలుస్తోందన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగన్

సంక్షేమ పథకాలతో నిరు పేదల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని కేతిరెడ్డి అన్నారు. సచివాలయాలు, నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధి, అమ్మఒడి, రైతు భరోసా, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు, ఆరోగ్యశ్రీ ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో వైఎస్ జగన్ చిరస్థాయిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నందిని, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బడన్నపల్లి కేశవరెడ్డి, వైస్ సర్పంచ్ నాగలూరు మంజునాథరెడ్డి, మండల కన్వీనర్ రామయ్య, మండల సచివాలయాల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు రేగాటిపల్లి సురేష్‌రెడ్డి, నాగానందరెడ్డి, ఓబిరెడ్డి, నాయకులు రఘునాథరెడ్డి,పాపన్న, శివయ్య, బాలమోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, దివాకర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, ఓబుళనాయనపల్లి గంగాధర్, ఆదినారాయణరెడ్డి (లడ్డు), జయరాం, గవ్వల ప్రభాకర్, కనంపల్లి రవి, భాస్కర్‌రెడ్డి, పోతిరెడ్డి, రాజశేఖర్‌గౌడ్, బడన్నపల్లి, గొల్లపల్లి, నాగలూరు, మల్కాపురం గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడ్ పటిష్టంగా అమలు చేయాలి



హాజరు పట్టికను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రామానాయక్

గాండ్లపెంట: సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు కోడ్ పటిష్టంగా అమలు చేయాలని ఎంపీడీఓ రామానాయక్ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. మంగళవారం ఆయన మలమీదపల్లి సచివాలయాన్ని తనిఖీ చేశారు. అటెండెన్స్ పరిశీలించి, సిబ్బంది ఎక్కడున్నారు అని ఆరా తీశారు. అనంతరం గదులను పరిశీలించి మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎక్కడా ఎలాంటి పోస్టర్లు, బ్యానర్లు, గోడరాతలు ఉండకూడదని, రోజూ గ్రామాల్లో పరిశీలించాలని సూచించారు.

నేడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రచారం

కనగానపల్లి: రాప్తాడు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి బుధవారం నుంచి మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నారు. తొలిరోజు మండలంలోని పర్వతదేవరపల్లి గ్రామం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి దాదులూరు, కుర్లపల్లి, మామిళ్లపల్లి గ్రామాల్లో కొనసాగనున్నట్లు ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ తెలిపారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మోడల్ స్కూల్‌లో ఇంటర్‌కు దరఖాస్తు చేసుకోండి

ధర్మవరం అర్బన్: ధర్మవరంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ప్రవేశం కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పద్మశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని పేర్కొన్నారు. పదో తరగతి మార్కుల మెరిట్ ద్వారా రిజర్వేషన్ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.150, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.200 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 28 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'ఓపెన్' పరీక్ష కేంద్రాల తనిఖీ

కదిరి అర్బన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఓపెన్ పది, ఇంటర్ పరీక్షలను ఆర్డీఓ రాఘవరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంఈఓ చెన్నకృష్ణ ఉన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



వేపమానిపేటలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్



కదిరిలో ఓటు అడుగుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ తదితరులు

- ఇంటింటా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం

తలుపుల: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ తెలిపారు. మంగళవారం ఆయన తలుపుల మండలం వేపమానిపేట పంచాయతీ చదలవాండ్లపల్లి, వేపమానిపేట, ఎస్సీ కాలనీ, ఊసయ్యగారిపల్లి, శింగనపల్లి, పెద్దపల్లి గ్రామాల్లో జెడ్పీటీసీ గిరిధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులురెడ్డితో కలిసి మక్బూల్ అహ్మద్ గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. మహిళలు హారతులు పట్టి ఆహ్వానించారు. ప్రతి నెలా ఠంచన్‌గా వలంటీర్ ద్వారా పింఛన్ అందుకుంటున్న వృద్ధులు సాదరంగా స్వాగతించారు. సంక్షేమ పథకాలను అర్హుల దరికి చేరుస్తున్న మనసున్న మారాజు జగన్‌నే మళ్లీ సీఎం చేసుకుంటామని ఆనందంతో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ రఫినాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డీకే బాబు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, సాయిరెడ్డి, సీనియర్ నాయకులు వివేకానందరెడ్డి, రఘురాములు, సర్పంచ్‌లు కుర్లి శివారెడ్డి, షేక్షావలి, వెంకటనారాయణ, మనోహర్‌నాయుడు, దివాన్‌వలి, ఉత్తారెడ్డి, శివారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ టోపీ రమణ, లోకనాథరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే విజయ సోపానాలు

కదిరి టౌన్: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీ విజయానికి సోపానాలుగా మారనున్నాయని పార్టీ నేతలు పేర్కొన్నారు. మంగళవారం కదిరి పట్టణంలోని 24, 28, 6వ వార్డుల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ భార్య బీఎస్ దిల్షాద్ పర్వీన్ మక్బూల్, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజీమున్నీసా, వైస్ చైర్‌పర్సన్ కొమ్ము గంగాదేవి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు కళ్యాణ్‌కుమార్, రాంప్రసాద్, దాదాపీర్, మురళి, శంకర్, సంజయ్, రవి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్యాంకుమిత్రలను విధులకు దూరంగా ఉంచండి



ఎంపీడీఓ శివనాగప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బత్తలపల్లి: ఓటర్లను ప్రభావితం చేసే అవకాశమున్నందున ఎన్నికలు పూర్తయ్యే వరకు బ్యాంకు మిత్రలను విధులకు దూరంగా ఉంచాలని వైఎస్సార్‌సీపీ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో నోడల్ ఆఫీసర్లు (ఎంసీసీ) తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీఓ శివనాగప్రసాద్‌ను వైస్ ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, దంపెట్ల సర్పంచు చల్లా కరుణాకర్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి కలిసి ఫిర్యాదు చేశారు. బత్తలపల్లి మండలంలోని పలు గ్రామాలకు బ్యాంక్‌మిత్రలు ఒక రాజకీయ పార్టీకి మద్దతుగా పని చేస్తూ వారు ఓటర్లను ప్రభావితం చేస్తున్నారన్నారు. వీరు బ్యాంకు డబ్బులు చెల్లిస్తున్నట్లుగా రాజకీయ పార్టీ మద్దతుతో వారి డబ్బులను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై తాము నిలదీస్తే తాము బ్యాంకు డబ్బులు చెల్లిస్తున్నామంటూ సమాధానమిస్తున్నారన్నారు. కావున వీరిని ఈ ఎన్నికలు పూర్తయ్యేంత వరకు విధులకు దూరంగా ఉంచాలని కోరారు. ఈ విషయమై ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో తాము ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి రూ.2లక్షల విరాళం

గాండ్లపెంట: మలమీదపల్లి గ్రామ పంచాయతీ కరణంవారిపల్లిలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్ మంగళవారం రూ.2 లక్షల విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

గోవింద నామస్మరణతో మార్మోగిన న్యామద్దెల



పూజల్లో పాల్గొన్న తోపుదుర్తి రాజశేఖరరెడ్డి

చెన్నేకొత్తపల్లి: న్యామద్దెల గ్రామం గోవింద నామస్మరణతో మార్మోగింది. గ్రామంలోని దళితవాడలో లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామి ఉత్సవాలు గ్రామపెద్దల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి స్వామి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. మంగళవారం ఉదయం ఆలయంలో స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. ఉత్సవాలను తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖరరెడ్డి స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఆయన వెంట స్థానిక నాయకుడు రామకృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

బత్తలపల్లి: దంపెట్ల సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. దంపెట్ల సమీపంలోని ముళ్లపొదల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో తమ సిబ్బందితో మెరుపుదాడులు నిర్వహించామన్నారు. ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి, వారి నుంచి రూ.13,150 నగదుతో పాటు ఆరు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరిని ధర్మవరం కోర్టులో హాజరు పర్చనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మహిళలకు చట్టాలపై అవగాహన

చెన్నేకొత్తపల్లి: ప్రతి మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మహిళా సంఘం లీడర్లు సూచించారు. ఓబుళంపల్లిలో మంగళవారం టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు బాల్యవివాహాలు, గృహ హింస, చిన్నారుల హింస తదితర చట్టాలపై వివరించారు. మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉంటే మహిళలకు అన్యాయం జరిగినపుడు పోరాడేందుకు వీలుంటుందన్నారు. ఆదిశక్తి సొసైటీ సీఈవో చిట్టెక్క, మహాశక్తి సీఈవో రమీజా, పాలకవర్గ సభ్యులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

భక్తజన సంద్రం.. కాటికోటేశ్వరక్షేత్రం



పూజలందుకుంటున్న కాటికోటేశ్వరుడు



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న దుకాణాలు

బత్తలపల్లి: సంజీవపురం సమీపంలోని కాటికోటేశ్వర క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం రాత్రి 12 గంటకు లంకాదహనం ముగియడంతో ప్రధాన ఘట్టం పూర్తయింది. ఉత్సవాలలో నాల్గోవరోజైన మంగళవారం పరుష ఘనంగా జరిగింది. భక్తులు తమ మొక్కులలో భాగంగా ఎడ్లబండ్లను, ట్రాక్టర్లను ప్రత్యేకంగా అలంకరించి కొండ చుట్టూ ప్రదక్షిణలు చేశారు. బియ్యం, ఇతరత్ర వస్తువులు కానుకలుగా సమర్పించుకున్నారు. క్షేత్రంలో వెలసిన వివిధ దేవాలయాల్లో భక్తులు పూజలు చేశారు. సాయంత్రం 7 గంటలకు స్వామి మూలస్థానమైన ఈదుల ముష్టూరుకు ప్రభను క్షేత్రం నుంచి తరలించారు. ముష్టూరులో ప్రభ ఊరేగింపు నిర్వహించారు. బుధవారం గ్రామంలో మారుపూజ నిర్వహించిన అనంతరం జంతుబలులు ఇవ్వడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ధర్మవరం రూరల్ సీఐ ఆరోహణరావు ఆధ్వర్యంలో బత్తలపల్లి ఎస్‌ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. జేబు దొంగలు కొందరు చేతివాటం ప్రదర్శించి భక్తుల జేబులకు చిల్లులు పెట్టారు. ఇలా దొరికిన వారికి పోలీసులు తగిన బుద్ధి చెప్పారు. వేడుకలలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకరరెడ్డి, ముష్టూరు నరసింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు రేణుక, ఓబిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, సాయి సింహారెడ్డి, రాజసింహారెడ్డి, మల్లికార్జునరెడ్డి, దేవేంద్రరెడ్డి, ఆనందరెడ్డి, గంగాధరరెడ్డి, నాగిరెడ్డి, శివారెడ్డి, లింగారెడ్డి, నల్లపరెడ్డి, నిరంజన్‌రెడ్డి, పాటిల్ ఓబిరెడ్డి, శంకరరెడ్డి, చిట్టిబాల మనోహరరెడ్డి, కుమ్మర శ్రీరాములు, సీపీఐ నాయకులు కమతం కాటమయ్య, సర్పంచు చెడిపోతుల గోపాల్, అర్చకులు కొండన్న, శ్రీనప్ప, బూసప్ప, శివయ్య తదితరులు పాల్గొన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు.

కిటకిటలాడిన దుకాణాలు

ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన దుకాణాలు కిటకిటలాడాయి. మిఠాయిలు, బొరుగులు, ఇతరత్ర వస్తువులు, ప్రసాదాలతో పాటు గాజులు, బొమ్మలను కొనుగోలు చేయడానికి భక్తులు ఉత్సాహంగా ముందుకు వచ్చారు.